వీరే అయియున్నారు. వీరికి నిడుదవోలు ఎష్టేటులో రాజా పార్థ సారధి అప్పారావుగారితో మూడవ భాగమును అన్న శ్రీ రాజా రంగయ్యాప్పారావు బహద్దరుగారితోపాటు మేడూరు ఎష్టేటులో రెండవ భాగమును వచ్చియున్నవి. వీరు 1911-వ సంవత్సరము మే 13-వ తేదీని పరలోకగతు లయిరి. పెద్ద కుమారు లగు శ్రీ రాజా వేంకట రామయ్యాప్పారావు బహద్దరుగారును రెండవ కుమారు లగు శ్రీరాజా శోభనాద్రి అప్పారావు బహద్దరుగారును మైనరు లగుటచే ఎష్టేటు కోర్టు ఆఫ్ వార్డ్సువారు పరిపాలించుచున్నారు.



5. శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరుగారు. వీరు కపిలేశ్వరపురము.ఎష్టేటు జమీందారులు. వీరు కూడ భాగమునకై అన్నగారిమీఁద ప్రత్యేకముగ వ్యాజ్యము తెచ్చిరి. కాని ప్రీవీ కవున్సిలు తీర్పు రాకపూర్వమే గతించిరి. వారి కుమారు లగు శ్రీ రాజా వేంకట రంగయ్యాప్పారావు బహద్దరుగారు అప్పటికి మైనరు అయినందున ఎష్టేటు కోర్టాఫ్ వార్డ్సువారివలన పరిపాలింపఁబడి 1894-వ సంవత్సరము శెప్టెంబరు 9-వ తేదిని ఒప్పగింత చేయఁబడినది. వీరి ముగ్గురు పుత్రులలో జ్యేష్ఠులను ఉయ్యూరు రాజాగారికి దత్తు ఇచ్చినారు. రెండవ కుమారు లగు శ్రీ రాజా శ్రీమన్నారాయణప్పారావు బహద్దరుగారును, మూడవ కుమారు లగు శ్రీ రాజా శ్రీనివాస అప్పారావు బహద్దరుగారును చిన్న లగుటచే విద్య నభ్యసించుచున్నారు.

6. శ్రీ రాజా సింహాద్రి అప్పారావుగారు. వీరు తేలప్రోలు ఎష్టేటు జమీందారుగారు. వీరు బహుబలశాలు లని ధైర్యము కలవారని ఖ్యాతివడసిరి. వీరు 1889-వ సంవత్సరము నవంబరు 29-వ తేదిని పరలోకగతు లైరి. వీరి కుమారు లగు శ్రీ రాజా శోభనాద్రి అప్పారావు బహద్దరు జమీందారుగారు అప్పటికి కొన్నిమాసముల శిశువై యున్నారు. అందుచే చాల కాలము ఎష్టేటు కోర్టాఫ్ వార్డ్సువారి



శ్రీ రాజా సింహాద్రి అప్పారావు బహద్దరుగారు

స్వాధీనములో నుండి 1910-వ సం. ఆగష్టు 31-వ తేదిని శ్రీ రాజా గారికి అప్పగింత చేయఁబడినది. వీరు సర్వజనోపయుక్త మగు గోషా ఆసుపత్రిని నూజవీడునందు కట్టించుచున్నారు. వీరి సోదరీమణిగారు శ్రీ పిఠాపురము దత్తకుమారరాజాగారి జ్యేష్ఠపుత్రుల జనానావారై యున్నారు. వారికిఁగాను తమ యెష్టేటులో ఇరువదివేలు చెల్లు పాములపాడు అను గ్రామమును సమస్తమైన హక్కులతోను ఇచ్చియున్నారు.



7. శ్రీ రాజా వేంకటరామయ్యాప్పారావు బహద్దరుగారు. వీరు మేడూరు ఎష్టేటు జమీందారులు. నూజవీడు ఎష్టేటులో ఆఱవ